క్లుప్తంగా

మిత్రుడి కుటుంబానికి చేయూత



ఆర్థికసాయం అందజేస్తున్న మిత్రులు

వైరా: వైరా మధు విద్యాలయంలో 1996–97 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు తమతో పాటు చదువుకున్న స్నేహితుడి కుటుంబానికి మంగళవారం చేయూత అందజేశారు. తమ తోటి మిత్రుడు చీదురాల ప్రభుదాస్ మృతి చెందడంతో కుటుంబం గడవటం కష్టం కావడంతో వారంతా రూ.40 వేలు సేకరించి ప్రభుదాస్ తల్లికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జాలాది రామకృష్ణ, నంబూరి కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.

ఇరువురికి 'సృజన' పురస్కారాలు



గాదె సత్యం దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

సత్తుపల్లిరూరల్: ఉగాది సందర్భంగా సృజన సాహితీ సమాఖ్య ఆధ్వర్యాన సత్తుపల్లికి చెందిన గంగుల బాబు, గాదె సత్యంకు పురస్కారాలు అందజేసి సన్మానించారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో తొలుత గంగుల బాబును సన్మానించి పురస్కారం అందజేయగా.. ఆతర్వాతగాదె సత్యం – లక్ష్మి దంపతులను సత్కరించారు. సృజన అధ్యక్షుడు గట్టే వాసుతో పాటు ఆడమ్స్, పసుపులేటి నాగేశ్వరరావు, బి.మధుసూదన్‌రాజు, చిత్తలూరి ప్రసాద్, దారా కృష్ణారావు, కొడిమెల అప్పారావు, వెల్ది జగన్మోహన్‌రావు, శివాజీ, మూర్తి, విజయలక్ష్మి, టి.ప్రతాప్, చెన్నారెడ్డి, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

అన్నదానం



భోజనం వడ్డిస్తున్న దాతలు

మధిర: పట్టణంలోని మదర్‌థెరిస్సా మానసిక వికలాంగుల కేంద్రంలో మంగళవారం ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం మండలం నెమలి గ్రామానికి చెందిన మీనుగు వాసు, జయలక్ష్మి దంపతులు దివ్యాంగులకు అన్నదానం కార్యక్రమ నిర్వహించారు. ఈ సందర్భంగా సేవాసదనం నిర్వాహకులు నల్లపు స్వర్ణలత దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హారిక, సూర్య జితేంద్ర కుమార్ పాల్గొన్నారు.

ఆలయాల్లో..



ఆంజనేయస్వామి ఆలయంలో..

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని అయ్యగారిపేట శ్రీభక్తాంజనేయస్వామి, వేంసూరురోడ్‌లోని శ్రీ మెట్టాంజనేయస్వామి ఆలయాల్లో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చల్లగుళ్ల నర్సింహారావు, చల్లగుండ్ల కృష్ణయ్య, నాగళ్ల ప్రసాద్, బొంతు మాధవరావు, రజిని, మల్లూరు అంకమరాజు, కాలినేని కాంతారావు పాల్గొన్నారు.

రంజాన్ తోఫా పంపిణీ



సరుకులు అందజేస్తున్న ఎస్సై షాకీర్

కల్లూరు: స్థానిక జామతే ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో మంగళవారం ముస్లిం కుటుంబాలకు ఎస్సై ఎస్‌కె.షాకీర్ రూ.50 వేల విలువైన రంజాన్ తోఫాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ అమీరుద్దీన్, ఎంపీఐ సంగం వెంకటపుల్లయ్య, ఎండి.నయీమ్ పాష, ఎండి.గౌస్, ఎండి.సలీం, ముస్లిం మైనార్టీ మండల కమిటీ అధ్యక్షుడు సయ్యద్ అలీ, మసీదు కమిటీ అధ్యక్షులు హనీఫ్, ఇమామ్, ఎండీ ముజాహిద్, జలాలుద్దీన్, సుభాని, ఇషాక్, ఇస్మాయిల్, ఇంతియాజ్, ముజీబ్, షరీఫ్, మదార్ పాల్గొన్నారు.

షడ్రుచుల క్రోధి

తెలుగు సంవత్సరం ఉగాది వేడుకలు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తెల్లవారుజామునుంచే ఆలయాలకు భక్తులు పోటెత్తారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇళ్లను, పశువులు, జీవాలకు రంగులు పూసి అందంగా అలంకరించారు. ఉగాది పచ్చడి తయారు చేసి అందరికీ పంచిపెడుతూ ఉగాది శుభాకాంక్షలు తెలుపుకున్నారు. వ్యాపారులు దస్త్రం పూజ, రైతులు ఏరువాక సాగి తమ పను ప్రారంభించారు. సాయంత్రం పంచాంగ శ్రవణ కార్యక్రమం నిర్వహించి వేద పండితులతో రాశిఫలాలు తెలుసుకున్నారు. – సాక్షి నెట్‌వర్క్

ఘనంగా ఉగాది సంబురాలు
- ఆలయాలకు పోటెత్తిన భక్తులు
- కొత్త పనులకు శ్రీకారం..
- పంచాగశ్రవణం వినేందుకు ఆసక్తి కనబర్చిన ప్రజలు



వైరా: ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ క్యాంపు కార్యాలయంలో పంచాంగ శ్రవణ కార్యక్రమం



తల్లాడ: సీతారామచంద్రుల విగ్రహాలతో ఊరేగింపు నిర్వహిస్తున్న భక్తులు



సత్తుపల్లిటౌన్: ఉగాది పచ్చడితో చిన్నారులు



చింతకాని: శ్రీ చెన్నకేశవస్వామి ఆలయంలో పంచాగ శ్రవణం..



బోనకల్: ముష్టికుంట్లలో గొర్రెపొట్టేళ్ల ప్రభబండితో ఊరేగింపు



సత్తుపల్లిలోని జ్ఞాన సరస్వతి దేవి ఆలయంలో పంచాంగ శ్రవణం..



మధిర: డిప్యూటీ సీఎం భట్టికి శుభాకాంక్షలు తెలుపుతున్న వాకర్స్ క్లబ్ సభ్యులు



కొణిజర్ల: చిన్నగోపతి అభయాంజనేయస్వామి ఆలయంలో పూజలు..



ఏన్కూరు: గార్లఒడ్డు దేవాలయంలో పూజలు



కారేపల్లి: వీహెచ్‌పీ ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి పంపిణీ..



తల్లాడ: ముంబైలో జరిగిన ఆంధ్రమహాసభ ఉగాది సంబురాల్లో బాలు బృందం నృత్యం..

స్విమ్మర్స్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక



నరసింహారెడ్డి, అధ్యక్షుడు

మధిర: మధిర సిమ్మర్స్ అసోసియేషన్ నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా జంగా నరసింహారెడ్డిని మరోసారి సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జంగా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఉగాది పర్వదినం సందర్భంగా మధిర ట్యాంక్ బండ్ వద్ద అసోసియేషన్ సమావేశం నిర్వహించి నూతన కమిటీని ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా జింకల కోటేశ్వరరావు, పల్లపోతు ప్రసాదరావు, గండూరి రాంబాబు, కళ్యాణపు పూర్ణచంద్రరావు, ప్రధాన కార్యదర్శిగా చుక్కా రాంబాబుని ఎన్నుకున్నారు. సహాయ కార్యదర్శిగామైనీడి పూర్ణచంద్రరావు, కోశాధికారిగా రంగిశెట్టి శ్రీనివాసరావు, గౌరవ సలహాదారులుగా కొండూరు యలమందరావు, బనిగండ్లపాటి మూర్తి, ఆదూరి అబ్రహం, కొత్తూరు నరసింహారావు, ఉప్పెల సాంబిరెడ్డి,ప్రచార కార్యదర్శిలుగా లింగంపల్లి అప్పారావు, వేముల నవీన్ కుమార్, శీలం శ్రీనివాసరెడ్డి, యలమద్ది రాము, దారా సుధాకర్, చలువాది రాజశేఖర్ ఎన్నికయ్యారు. వారితోపాటు మరో 15 మంది కార్యవర్గ సభ్యులుగా ఉన్నారు.

క్రీడా దుస్తులు, కిట్లు పంపిణీ

కల్లూరు: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థినులకు తోపుడుబండి ఫౌండేషన్ నిర్వాహకులు ఎస్‌కె.సాధిక్ ఆలీ ఆధ్వర్యంలో క్రీడా దుస్తులు, ప్లేయింగ్ కిట్లు పంపిణీ చేశారు. ఈ మేరకు పాఠశాల సిబ్బంది ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. హెచ్‌ఎం పత్తిపాటి నివేదిత, పీఈటీ పసుపులేటి వీరరాఘవయ్య, స్టాఫ్ కార్యదర్శి మేడ రాజు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు ఫౌండేషన్ నిర్వాహకులు పాల్గొన్నారు.

బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం



విజేతలకు బహుమతులు అందజేస్తున్న వినోద్‌రావు

ఏన్కూరు/ తల్లాడ/ కారేపల్లి: బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమని ఖమ్మం పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు అన్నారు. మంగళవారం పలు మండలాల్లో ఆయన పర్యటించి ప్రచారం నిర్వహించారు. ఏన్కూరు మండలపరిధిలోని తిమ్మారావుపేటలో జరుగుతున్న క్రికెట్ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. అదేవిధంగా తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో కోదండ రామాలయంలో పూజలు నిర్వహించి ప్రచారం నిర్వహించారు. కారేపల్లి మండలంలో శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయంలో ఉగాది పచ్చడి పంపిణీ కార్యక్రమంలో వినోద్‌రావు దంపతులు హాజరయ్యారు. ఏన్కూరులో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్, కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్, జాతీయ అథ్లెట్ వినయ్‌రావు, తల్లాడలో బీజేపీ మండలాధ్యక్షుడు ఆపతి వెంకటరామారావు, నాయకులు ఎల్లంకి సుదాకర్, గాదె కృష్ణారావు, కారేపల్లిలో తురక నారాయణ, వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు, రవి, రాంబాబు, చిన్ని శ్రీనివాసరావు, రమేష్, రామారావు, రాముధరక్, యామిని, లలిత, కొమరయ్య, సారంగపాణి, సురేష్, రాములు, బిచ్చానాయక్, మల్లేష్, వీర బాబు తదితరులు పాల్గొన్నారు.

గోశాలకు వితరణ



గోశాలకు వస్తువులు అందజేస్తున్న దాతలు

వైరా: వైరా లయన్స్‌క్లబ్ మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు కుమారుడు కోడలు చింతోజు రాకేష్ , మౌనికల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక వేద పాఠశాల సమీపంలోని గోశాలకు పశుగ్రాసం, చెక్క, తవుడు, బెల్లం తదితర సామగ్రి వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు ఉపేందర్‌రావు, బాధ్యులు వెంకటేశ్వరరావు, చింతోజు సీత, కన్యదారి హనుమాయమ్మ, రాము, సుధాకర్, కుమారస్వామి, రాధిక, తదితరులు పాల్గొన్నారు.

జమలాపురంలో పూజలు

ఎర్రుపాలెం: తెలంగాణా తిరుపతి జమలాపురం శ్రీవేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో మంగళవారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని పూజలు చేశారు. ఆలయంలోని శ్రీవారిని, శ్రీఅలివేలు మంగ, శ్రీపద్మావతి అమ్మవార్లను దర్శించుకుని పూజలు నిర్వహించుకున్నారు. శ్రీవారికి , అమ్మవార్లకు మల్లు నందిని పట్టు వస్త్రాలను బహూకరించారు. ప్రసాదాలు అందజేశారు. ఈమె వెంట కాంగ్రెస్ మండలాధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.



పట్టువస్త్రాలను తీసుకొస్తున్న మల్లు నందిని

చలివేంద్రాలు ప్రారంభం


కారేపల్లి: స్థానిక కారేపల్లి క్రాస్‌రోడ్డులో గుడ్‌మార్నింగ్ గ్రూప్ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ మంగళవారం ప్రారంభించారు. యువకులు ముందుకు వచ్చి సేవాకార్యక్రమాల్లో భాగస్వామ్యం కావటం అభినందనీయమన్నారు. నాయకులు పగడాల మంజుల,సూరపురెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, బాణోతు రామ్మూర్తి, ఇమ్మడి తిరుపతిరావు, సురేందర్ మనియార్, గోపాల్‌నాయక్, మేదరి టోనీ, గ్రూప్ సభ్యులు పుచ్చకాయల శ్రీనివాసరావు, వడ్డె వెంకటయ్య, ఎస్‌కె.హైమద్, కృష్ణమూర్తి, నెహ్రూ, సురేష్, బట్టు మోహన్, గుజ్జర్లపూడి రాకేష్, సిద్ధంశెట్టి నాగయ్య పాల్గొన్నారు.

సత్తుపల్లిరూరల్: సత్తుపల్లి పట్టణంలోని విద్యుత్ శాఖ ఏడీఈ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మంగళవారం సత్తుపల్లిటౌన్ సీఐ టి.కిరణ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాధవాచారి, నాగేశ్వరరావు, కోటి, రంగాచారి, రాజు, డాక్టర్ సాంబశివ, హరి పాల్గొన్నారు.




కారేపల్లి: చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాందాస్‌నాయక్

కల్లూరు: కల్లూరులోని ప్రభుత్వాసుపత్రిలో మంగళవారం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నవ్యకాంత్ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రికి వస్తున్న రోగుల కోసం దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.



సత్తుపల్లిరూరల్: చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న సీఐ టి.కిరణ్



కల్లూరు: ప్రభుత్వాస్పత్రిలో..

ఇఫ్తార్ విందు



ఖర్జురాపండు తినిపిస్తున్న సండ్ర

సత్తుపల్లి: సత్తుపల్లి పట్టణ పరిధిలోని మసీదుల్లో ఎంపీ నామ నాగేశ్వరరావు సహకారంతో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. సత్తుపల్లి జామె మసీద్‌లో ముస్లింలతో కలిసి దువాలో పాల్గొన్నారు. మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ, వేములపల్లి మధు, గఫార్, దొడ్డా శంకర్‌రావు, మధార్, వేణు, అవినాష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ బలోపేతంలో కీలక పాత్ర

- ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి

సత్తుపల్లి: దేశంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అయ్యేందుకు ఎన్‌ఎస్‌యూఐ క్రీయాశీలకంగా వ్యవహరిస్తూ కీలక పాత్ర పోషిస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి అన్నారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎన్‌ఎస్‌యూఐ ఆవిర్భవ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాలను ఆవిష్కరించి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... దేశంలో కాంగ్రెస్ పార్టీకి అనుబంధంగా ఎన్నో పోరాటాలు చేసి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, ఎన్‌ఎస్‌యూఐ నియోజకవర్గ అధ్యక్షులు అర్వపల్లి సందీప్‌గౌడ్, గాదె చెన్నారావు, చల్లగుళ్ల నర్సింహారావు, వంశీ, దీపక్, సాయిగోవర్ధన్, కళ్యాణ్, శ్రీనివాస్, ధనీష్, నవనీత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఎన్‌ఎస్‌యూఐ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి

ఆలయ వార్షికోత్సవం

సత్తుపల్లిరూరల్: మండల పరిధిలోని గంగారం శ్రీ కామాక్షి దేవాలయం 51వ వార్షికోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కుంకుమ పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి దంపతులను ఆలయకమిటీ నిర్వాహకులు సత్కరించారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సగం సగం పనులే..

అసంపూర్తిగా రోడ్డు కల్వర్టులు
- నిత్యకృత్యమైన ప్రమాదాలు
- పట్టించుకోని అధికారులు
- ఇబ్బందుల్లో ప్రయాణికులు



అధికారుల పర్యవేక్షణలోపం, పాలకుల నిర్లక్ష్యం కారణంగా పలు గ్రామాల మధ్య ఉన్న వంతెనల నిర్మాణం పూర్తికావడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. వంతెనలు నిర్మించినా పనులు అంసంపూర్తిగా ఉండదంతో వాహనదారులు బిక్కుబిక్కుమంటూ రాకపోకలు సాగించాల్సిన పరిస్థితి దాపురించింది.

ఎర్రుపాలెం: మండలంలోని బనిగండ్లపాడు – భీమవరం గ్రామాల మధ్య బీటీ రోడ్డులో అసంపూర్తిగా ఉన్న కల్వర్టుల నిర్మాణాలను అధికారులు పూర్తి చేయకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఈ రోడ్డు విస్తరణ పనులు జరిగి దశాబ్ద కాలం దాటింది. ఈ రోడ్డుపై బనిగండ్లపాడు, చొప్పకట్లపాలెం, మామునూరు, అయ్యవారిగూడెం, భీమవరం, గుంటుపల్లి గోపవరం తదితర గ్రామాల ప్రజలు నిరంతరం ప్రయాణిస్తుంటారు. రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగానే ఈ రహదారిలో 12 కల్వర్టుల నిర్మాణాలకు అప్పటి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. వీటి నిర్మాణాల కోసం ప్రభుత్వం గత 4 సంవత్సరాల క్రితం రూ.3 కోట్ల నిధులు మంజూరు చేసింది. ఈ రోడ్డుపై దాదాపు 12 కల్వర్టుల నిర్మాణాలకు గానూ అందులో 8 కల్వర్టులను అసంపూర్తిగానే వదిలేశారు.

తరచుగా ప్రమాదాలు..

అప్రోచ్ రోడ్లు సరిగ్గా లేకపోవడంతో ద్విచక్ర వాహన చోదకులు ప్రయాణంలో నరకం చూస్తున్నారు. పాలకులు, అధికారులు మాత్రం కనికరించడం లేదు. అయ్యవారిగూడెం గ్రామ సమీపంలో అసంపూర్తి కల్వర్టు నిర్మాణం దగ్గర ఇటీవల ఇరువురు వ్యక్తులు కూడా ప్రమాదాలకు గురై మృతి చెందారు. పలువురు గాయపడ్డారు. వర్షాకాలంలో మరింతగా ఇబ్బంది పడుతున్నారు. వాహనాలు జారిపోయి పక్కనే ఉన్న వాగులోకి కొట్టుకుపోతున్నారు. కల్వర్టుల దగ్గర ప్రమాదాలు నిత్యకృత్యంగా మారినప్పటికీ అధికారుల్లో, పాలకుల్లో చలనం లేదు.



అయ్యవారిగూడెంలో బస్టాండ్ వద్ద అసంపూర్తిగా ఉన్న కల్వర్టు

కనికరించని అధికారులు..

పలు కల్వర్టులకు రిటైనింగ్ వాల్స్ పూర్తి చేయలేదు. ఇనుప సువ్వలు దర్శనమిస్తున్నాయి. ప్రయాణ సమయంలో ద్విచక్రవాహనదారలు ప్రమాదాలకు గురై మృతి చెందిన సందర్భాలు చాలానే ఉన్నాయి. ఈ క్రమంలో వంతెనలు నిర్మించాలని అఖిల పక్ష నాయకులు ధర్నాలు చేసినా.. ఫలితం శూన్యం. కనీసం హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పటు చేయని పరిస్థితి నెలకొంది. ప్రయాణంలో ప్రజల ప్రాణాలు గాల్లో కలసిపోతున్నా.. అధికారులకు, పాలకులకు పట్టడం లేదని సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి.

వంతెన పూర్తి చేయాలి..



అయ్యవారిగూడెం – భీమవరం గ్రామాల మధ్యలోని వంతెనలు పూర్తయితే రాకపోకలకు ఇబ్బందులు లేవనుకున్నాం. వంతెన నిర్మించినా పూర్తి స్థాయిలో పనులు చేయలేదు. వర్షాకాలంలో ఇద్దరు వ్యక్తులను కల్వర్టునుంచి జారిపడి కొట్టుకుపోతుండగా నేనే స్వయంగా కాపాడాను. ఇకనైనా అధికారులు స్పందించి పనులు త్వరగా పూర్తి చేయాలి.

– శీలం సత్యనారాయణరెడ్డి, అయ్యవారిగూడెం

భయంగా ఉంది..



కల్వర్టుల వద్ద ఎక్కిదిగే సమయాల్లో భయంగా ఉంటుంది. అప్రోచ్ రోడ్డు కూడా అధ్వానంగా ఉంది. వర్షాకాలంలో ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సి వస్తుంది. కల్వర్టుల గోడల ఇనుపసువ్వలు కూడా తుప్పుపడుతున్నాయి. ఏళ్ల తరబడి వంతెన కోసం నిరీక్షించాం. అసంపూర్తి కల్వర్టుల వద్ద వాహనదారులు పడుతున్నా.. పాలకులకు, అధికారులకు ఏమాత్రం కూడా పట్టడం లేదు.

– మల్లారపు బాలాజీ, అయ్యవారిగూడెం

మరోసారి టెండర్‌కు పిలుస్తాం..



కల్వర్టు నిర్మాణాలకు గతంలో కాంట్రాక్టర్ వేసిన టెండర్ రద్దు చేశాం. ఎన్నికల కోడ్ తర్వాత మరోసారి టెండర్‌కు పిలుస్తాం. అప్రోచ్ రోడ్ల నిర్మాణాలకు కూడా మరో రెండు కోట్ల రూపాయలు మంజూరయ్యాయి. త్వరలోనే పనులు పనులు మొదలు పెడతాం

– రాజేష్, ఆర్‌అండ్‌బీ ఏఈ, ఎర్రుపాలెం